క్లుప్తంగా

మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలి



పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న హిమాన్షు శంకర్ త్రివేది

బేతంచెర్ల: ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్టులో ప్రత్యేక నిఘా పెట్టాలని నంద్యాల జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ హిమాన్షు శంకర్ త్రివేది సూచించారు. గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా సమస్యాత్మక గ్రామాలు, రౌడీషీటర్ల వివరాలపై ఆరా తీశారు. అదేవిధంగా రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ ప్రీతం రెడ్డి, ఎస్‌ఐ శివ శంకర్ నాయక్‌కు ఆయన సూచించారు.

వలంటీర్ల రాజీనామా

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తూ కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదుగురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఒకటవ గ్రామ సచివాలయ పరిధిలో ముగ్గురు, రెండు, నాల్గవ సచివాలయాల పరిధిలో ఒక్కొక్కరు చొప్పున రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదున్నీసాకు అందజేశారు. వారు మాట్లాడుతూ వలంటీర్లు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండడంతో స్వచ్ఛందగా ఆ పోస్టులకు రాజీనామా చేశామన్నారు.

వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని తిమ్మనాయినపేట మెట్ట సమీపంలోని పేరుసోముల రోడ్డులో గురువారం ఓ వ్యక్తి మృతి చెందాడు. కర్ణాటకకు చెందిన అశోక్(38) సంజామల మండలం పేరుసోములలో బేకరి నిర్వహిస్తున్నాడు. మధ్యాహ్నం పేరుసోముల నుంచి తిమ్మనాయినపేట మెట్ట వద్దకు వచ్చి కంపచెట్లలో పడి మృతి చెందాడు. మద్యం మత్తులో మృతి చెందాడని స్థానికులు భావించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.


టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 20 కుటుంబాలు



వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులతో ఓబులరెడ్డి

బనగానపల్లె రూరల్ : అవుకు మండలం మంగంపేట గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు గురువారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో శివ, శివరామ్, మౌలాలీ, భూపాల్, మనోజ్, మంజునాథ్, చంద్ర, మధుకుమార్, మహేంద్ర, మురళీకృష్ణ, మద్దిలేటి స్వామి, శ్రీనాథ్, రమణయ్య, సురేష్, మహేష్, రమేష్, రామాంజనేయులు, వెంకటేష్, శ్రీను, రామకృష్ణ తదితరులకు కాటసాని ఓబులరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఓబులరెడ్డి పిలుపునిచ్చారు.

సమస్యలు పరిష్కరించండి



మండల్ మీట్ నిర్వహిస్తున్న ఎంపీపీ చల్లా

అవుకు: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ మల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎండ తీవ్రతను ప్రజలకు వివరించి జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఉసేన్‌మియా, వైస్ ఎంపీపీ రామప్ప, డాక్టర్లు వినోద్‌కుమార్, యమునా తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

అవుకు: మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన రెండు వర్గాల మధ్య డప్పు కొట్టే విషయంలో గురువారం ఘర్షణ జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిన్న కంబగిరి వద్దిరాల సుంకులమ్మకు గత మంగళవారం బోనాలు సమర్పించేందుకు డప్పు కొట్టటానికి టి.కంబగిరిని పిలిచాడు. అదేవిధంగా అదే రోజు రామాపురంలో పెద్దమ్మకు బోనాలు చేస్తున్న బాలవీరయ్యకు డప్పు కొట్టటానికి కూడా ఒప్పుకున్నాడు. వద్దిరాలలో డప్పు కొట్టి మధ్యలోనే వచ్చేయటంతో చిన్న కంబగిరి అన్న పెద్ద కంబగిరి స్వామి ఎందుకు ఇలా మధ్యలోనే వచ్చావంటూ బహిర్భూమి వద్ద నిలదీశాడు. దీన్ని మనసులో పెట్టుకున్న టి.కంబగిరి అతని ఇంటివైపు వస్తున్న పెద్ద కంబగిరితో వాగ్వాదానికి దిగాడు. పెద్ద కంబగిరి కుమారుడు కల్యాణ్ జోక్యం చేసుకొని టి.కంబగిరిని కర్రతో తలపై కొట్టడంతో రక్త గాయమయ్యింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పెద్దకంబగిరి, కల్యాణ్‌పై కేసు నమోదు చేసామని ఎస్‌ఐ కిరణ్ బాబు తెలిపారు.

పేదల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం

- ప్రజల వద్దకే పాలనను మరోమారు ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

సంజామల: పేదల ఆర్థికాభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యమని, ఆ దిశగా ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పేరుసోముల, రామిరెడ్డిపల్లె గ్రామాలలో వారు రోడ్‌షో, ఎన్నికల ప్రచారం చేశారు. మండల ఉపాధ్యక్షుడు చిన్నబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పోచా శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమసుందర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డితో కలసి వారు విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. వారు మాట్లడుతూ జగనన్న ప్రభుత్వ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు మళ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జగనన్న మేనిఫెస్టోను పవిత్రంగా భావిస్తారని, సాధ్యమయ్యే హామీలనే ప్రకటించారని గుర్తు చేశారు. మళ్లీ మభ్యపెట్టే హామీలు గుప్పిస్తున్న చంద్రబాబును మరోమారు ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజల వద్దకే పాలనను మరోమారు ఆశీర్వదించాలని వారు కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పేరుసోముల సర్పంచ్ అందన శృతి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్, పేరుసోముల సొసైటీ బ్యాంక్ చైర్మన్ రహమతుల్లా, గౌరిగారి కిరణ్ కుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు అత్తార్ జావీద్, హుస్సేన్, ఓబులేసు, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

సంజామల: మండల పరిధిలోని పేరుసోములలో టీడీపీకి షాక్ తగిలింది. గురువారం పేరుసోములలో ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. బిరుసంటి ఐజయ్య, బిరుసంటి రమేష్, మసూరి శ్రీనువాసులు, సీతారాముడు, మహమ్మద్ హుస్సేన్, శ్రీకాంత్, నాగుర్ బాషా, కేశవ, ప్రకాశం, గౌరిగారి సురేంద్ర, దూదేకుల దస్తగిరి తదితరులకు ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిన్నబాబు, సర్పంచ్ అందనం శృతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, నాయకలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు మాత్రం అభివృద్ధి కనబడదు!

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పట్టణాలతోపాటు గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని, టీడీపీ నాయకులకు మాత్రం కనిపించడం లేదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం రాత్రి కమ్మవారిపల్లె, లక్ష్మంపల్లె, పెద్దవెంతుర్ల గ్రామాల్లో వారు రోడ్‌షో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం 600 హామీలిచ్చి ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించారని చెప్పారు. టీడీపీ నాయకుల బెదిరింపులకు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, కమ్మవారిపల్లె సర్పంచ్ కొండయ్య, నాయకులు నాగేశ్వరరావు, చంద్రశేఖర్‌రెడ్డి, కామేశ్వరరెడ్డి, రంగయ్య, నర్సయ్య, రామ్మోహన్, వెంకటేశ్వరరెడ్డి, తిరుపం రెడ్డి, కొండారెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కమ్మవారిపల్లెకు చెందిన ఎనిమిది టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. బాబుషా, ఉశేన్, బాల దస్తగిరి, బ్రహ్మం, రామానాయుడు, మునిబాషా తదితరులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కొలిమిగుండ్లలో టీడీపీకి భారీ షాక్!

- ఎమ్మెల్యే సమక్షంలో 200 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరిక
- పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుడు బీసీ జనార్దన్‌రెడ్డిని నమ్మొద్దు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి





వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి. ప్రధాన రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కొలిమిగుండ్ల: టీడీపీకి కొలిమిగుండ్లలో భారీ షాక్ తగిలింది. ఏకంగా 200 మంది గురువారం టీడీపీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, యువ నాయకుడు కాటసాని ఓబులరెడ్డి నాయకులు, కార్యర్తలతో కలిసి బ్రిడ్జి సమీపం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా జై జగన్... జైజై కాటసాని నినాదాలు హోరెత్తాయి. అనంతరం దాసరి మహేష్, నాగేశ్వర రావు, పెద్దదస్తగిరి, కంబగిరిస్వామి, రామాంజనేయులు, అలివేలి, అరుణ, లక్ష్మి, అంకాళమ్మ తదితరులకు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుడని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవుతాడని సాక్షాతూ బీసీ జనార్దన్‌రెడ్డి తన స్నేహితులతో అన్నారని, తనకు 2024 ఎన్నికలు చివరివని, ఓడితే కౌంటింగ్ కేంద్రం నుంచి హైదరాబాదుకు వెళ్తానని చెప్పుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. అయితే ఎల్లోమీడియా మాత్రం దుష్ప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉందని, కొలిమిగుండ్ల మండలంలో ఏదో జరిగిపోతుందని...వైఎస్సార్‌సీపీకి షాక్ అంటూ ప్రచారం చేయండం అవివేకమన్నారు. స్వార్థపరులతో ఎప్పటికైనా పార్టీకి నష్టమేనని, అలాంటి వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ విజయానికి అంకితభావంతో సైనికుల్లా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి,నాయకులు పేరం నందకిషోర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, సూర్య నారాయణరెడ్డి, పోరెడ్డి మనోహర్‌రెడ్డి, మబ్బు శివ రామసుబ్బారెడ్డి, ఎంకే నాయుడు, నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

కాపుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ పెద్దపీట





పాతపేట ప్రచారంలో పాల్గొన్న ముస్లిం పెద్దలు, యంబాయిలో ప్రచారం చేస్తున్న బుగ్గన అర్జున్ రెడ్డి



బలిజ నేతలతో మాట్లాడుతున్న హరి



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ బుగ్గన

డోన్ : కాపు, బలిజ, తెలగ, ఒంటరి సంఘీయుల సంక్షేమానికి సీఎం జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి పేర్కొన్నారు. గురువారం స్థానిక క్రిష్ణదేవరాయల విగ్రహం నుంచి బలిజ సంఘీయులు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను నాయకులు అభ్యర్థించారు. అదేవిధంగా సాయంత్రం బోయిన్‌చెరువు పల్లె , రాచర్ల, నేరేడుచెర్ల గ్రామాల్లోనూ ఎన్నికల ప్రచారం చేశారు. డోన్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మానానికి ప్రభుత్వం రూ.3కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా హరి గుర్తు చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఆలా శివ, నాగిరెడ్డి, శివయ్య, జనార్ధన్, రామకృష్ణ, శ్రీరాములు, కొరియర్ సత్యం, రమేష్, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమిని ఓడించండి

దేశ సమైక్యత, సమగ్రతలకు భంగం కలిగించే కూటమిని ఓడించాలని ముస్లిం మత పెద్దలు అక్బర్ బాషా అన్నారు. పట్టణంలోని పాతపేటలో ఆయన ముస్లిం సోదరులతో కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు.

బేతంచెర్ల: మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి వారి ఆర్థికాభివృద్ధికి అండగా నిలిచిన సీఎం జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని యంబాయి, మండ్లవానిపల్లె, రుద్రవరం గ్రామాల్లో సర్పంచ్ యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరయ్య, గ్రామ నాయకులు ప్రసాద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మౌలలీ, భోగప్ప ఆధ్వర్యంలో అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. అదేవిధంగా సిమెంట్ నగర్ గ్రామంలో స్టేట్ ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, యాకోబ్, మహేష్, నాగ శంకర్, సత్యం, కుమార్, ఓం శివ, యోబ్, జాకబ్, జేమ్స్, నాగమద్దయ్య, పీఎస్ బాషాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఆర్‌ఎస్ రంగాపురం గ్రామంలో ఎంపీపీ

మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామ నాయకులు యమసాని రామ మహేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి, ఎంపీటీసీ నాగేషు, యమసాని రామ మహేశ్వర్‌రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి , మోహన్‌రెడ్డి, తిమోతి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

డోన్ : పట్టణంలోని అంధుల కాలనీలో గురువారం రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, రైల్వే నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ మంగమూరి గోపాల్‌ల ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు సోమేష్ యాదవ్, పెయింటర్ మాబు, రమణ, భాస్కర్ పాల్గొన్నారు.

ప్యాపిలి: డోన్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక మెయిన్ బజార్‌లో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, వైఎస్సార్‌సీపీ నాయకులు జంగం చంద్రశేఖర్, చిన్న రామాంజనేయులు, చిన్న సుంకయ్య, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, తోట రవి తదితరులు పాల్గొన్నారు.





దివ్యాంగులతో మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి, ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నేడు ఎన్నికల ప్రచారం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెలో శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రేపు ఎమ్మెల్యే కాటసాని రోడ్డు షో

బనగానపల్లె : బనగానపల్లె మండల పరిధిలోని గ్రామాల్లో 4వ తేదీన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రోడ్డుషో, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. 4న మధ్యాహ్నం 3 గంటలకు టంగుటూరు, 4 గంటలకు కైప 4.30 గంటలకు కాపులపల్లి, 5 గంటలకు ఇల్లూరు కొత్తపేట, 6 గంటలకు తమ్మడపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే రోడ్డు షో, ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు గృహసారథులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని ఓబులరెడ్డి, కాటసాని మేధాశ్రీరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని జయమ్మ



మండపం వీధిలో ప్రచారం చేస్తున్న కాటసాని జయమ్మ, సోదరుడు కాటసాని తిరుపాల్ రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాదరెడ్డి,ఉదయ్‌భాస్కర్‌రెడ్డి

బనగానపల్లె రూరల్ : సీఎం జగనన్న ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి మేలు చేశారని, పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలోని ఖాజీవాడ, నాయీబ్రాహ్మణ కాలనీ గౌండవీధి, బోయపేట కాలనీల్లో గురువారం ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. బనగానపల్లె నియోజకర్గంలో చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ సంద్భంగా ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి అత్తార్‌జాహెద్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అనిల్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, నూకల వెంకటసుబ్బయ్య, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్, గోరెసా, గౌడవలి, మాబాషా, అమీర్, యూనుస్, నాగేంద్ర, ఆటోబాషా, గౌండ, అహ్మద్ హుస్సేన్, గౌండసుబ్బయ్య, కె వెంకటసుబ్బయ్య, నవీన్, మహబూబ్‌వలి పాల్గొన్నారు.

బనగానపల్లె : పట్టణ పరిధిలోని బీసీ కాలనీ, గోపాల్‌నగర్ కాలనీల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, కోడలు మేధాశ్రీరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ దివెనమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారియల్లమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీవేణి, కలాం, ముక్తియార్, జగదీశ్వరరెడ్డి, రసూల్, షాషా, పెద్దన్న, మహమ్మద్ హుస్సేన్, దాదావలి, గబ్బర్‌సింగ్, కదీర్, వజీద్, మహేష్, ఎక్బాల్, ఖాజా, అమీర్, నాగేష్, ఆటోబాషా, అహమ్మద్‌హుస్సేన్, అంబటి రవికుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, యూసుప్, బాలు, గౌస్, దేవుడు, మోహన్‌రెడ్డి, గౌండనాగరాజు, గౌండసుబ్బయ్య పాల్గొన్నారు.


కోవెలకుంట్ల: ఐదేళ్లుగా పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు), వైఎస్సార్‌సీపీ యువనాయకుడు కర్రా తేజవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సంతపేట, జెండామానువీధి, తదితర కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు అక్బర్‌బాష, అమీర్, న్యాయవాది రమేష్ పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలిచి మరోమారు ఆశీర్వదించాలని మండల కో ఆప్షన్‌మెంబర్, మైనార్టీ నాయకుడు దిల్కాబాషా సూచించారు. గురువారం టైలర్ల సంఘం ఆధ్వర్యంలో కోవెలకుంట్ల పట్టణంలోని బాబానగర్, కర్ణమయ్యవీధి, పక్కీర్‌పేట, సంతమార్కెట్, ఎరుకలివీధి, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మస్తాన్, మహబూబ్ ఉసేన్, రహంతుల్లా, రాంపండు, వలి, జహీర్, టైలర్ల సంఘం నాయకులు ఉసేని, మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మం, ఈశ్వరయ్య, భాష, రాముడు, రామయ్య, విష్ణు, సజ్జాద్, రహీం, పెద్ద మస్తాన్ పాల్గొన్నారు.


అవుకు: మండల పరిధిలోని జూనూతల గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి మేలు చేసిన సీఎం జగనన్న మరోమారు ఆశీర్వదించాలని చల్లా ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చల్లా ప్రజలను కోరారు.

అవుకు: మండల కేంద్రం అవుకులో గురువారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకుడు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సతీమణి దుగ్గిరెడ్డి అనితా రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ఎన్నికల ప్రచారం చేశారు. ఈబీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, మండపం వీధి, ఎస్సార్బీసీ తదితర కాలనీలలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముక్కమళ్ల పుల్లారెడ్డి, అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, నాయకులు వాయునంద గౌడ్, వేటూరి రమణ, బాలుడు, వలి, తిమ్మయ్య, మనోహర్, సాయినాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.


కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం కొలిమిగుండ్ల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి గొర్విమానుపల్లె, కొండమీదపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, నాయకులు బీవీ జగన్, పుల్లారెడ్డి, కంబగిరిస్వామి, గుర్రన్న, వీరనారాయణరెడ్డి, సుంకప్ప, సూర్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోవెలకుంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న లాయర్‌బాబు



కోవెలకుంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దిల్కాబాషా



జూనూతలలో ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

బాబు కుట్ర.. అవ్వాతాతలకు శాపం..!



కోవెలకుంట్ల: వినియోగదారుల కేంద్రం వద్ద పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు

కోవెలకుంట్ల: వలంటీర్ వ్యవస్థ ద్వారా 58 నెలల పాటు ప్రతి నెలా 1వ తేదీ తెల్లవారుజామున ఇంటి వద్దనే పింఛన్లు పొందిన అవ్వా, తాతలు, దివ్యాంగులు, వితంతువులకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రెండు నెలల నుంచి చుక్కలు చూపిస్తున్నాడు. బాబు కుట్రతో లబ్ధిదారులు ఫించన్లు తీసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాబు కుట్రతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించడంతో ఆ దుస్థితి నెలకొంది. మే పింఛన్ గ్రామ సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించడంతో కష్టాలు మరీ మితిమీరాయి. పింఛన్ సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమ కావడంతో పండుటాకులు మండుటెండల్లో పడరాని పాట్లు పడ్డారు. 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో నగదు డ్రా చేసుకునేందుకు వృద్ధులు అవస్థలు పడ్డారు. దీంతో బాబు తీరుపై శాపనార్థాలు గుప్పించారు వృద్ధులు. కోవెలకుంట్ల పట్టణంలోని స్టేట్‌బ్యాంకు, యూనియన్ బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులతో పాటు ఆయా శాఖలకు సంబంధించిన వినియోగదారుల కేంద్రాలు పింఛన్ దారులతో కిటకిటలాడాయి.